మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 1.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 237 ‖ వెల (Price) రూ.6.50

షష్ఠి

గురువారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 6-11. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి పగలు 2-05 వరకు. నక్షత్రం: చిత్త తెల్లవారుజామున 3-50 వరకు. వర్జ్యం: ఉదయం 10-02 నుంచి ఉదయం 11-49 వరకు. రాహుకాలం: పగలు 1-57 నుంచి పగలు 3-19 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-36 నుంచి ఉదయం 11-21 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-08 నుంచి పగలు 3-53 వరకు. అమృతకాలం: రాత్రి 8-42 నుంచి రాత్రి 10-28 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## సినీరంగంలో గద్దర్ పురస్కారాలు

**వచ్చే ఏడాది నుంచి అందజేస్తాం**

**ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహం: రేవంత్**

**రవీంద్రభారతిలో ప్రజాయుద్ధనౌక జయంతి వేడుకలు**

› 5



## నేడు కేసీఆర్ ప్రమాణం

బీఆర్ఎస్ఎల్పీ నేతగా బాధ్యతలు

› 2



## 16న రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్

రాష్ట్ర మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్ జేఏసీ పిలుపు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 31 (నమస్తే తెలంగాణ ): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోయిన ఆటోడ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వాహన సంఘాలు ఈనెల 16న రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వెహికిల్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బుధవారం రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్‌ను కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ బంద్‌కు › 3వ పేజీలో



## నేడు కేంద్ర తాత్కాలిక బడ్జెట్

**ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

**మోదీ రెండో పర్యాయంలో ఇదే చివరి బడ్జెట్**

› 7



## పంచాయతీ ఎన్నికలు జరపలేదేం?

**సమగ్ర వివరాలతో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయండి**

**రాష్ట్ర ప్రభుత్వం, ఈసీకి హైకోర్టు నోటీసులు**

› 3



## స్టూడెంట్ వీసాల్లో హైదరాబాద్ ఫస్ట్

**ప్రపంచస్థాయిలో యూఎస్ కాన్సులేట్ అగ్రస్థానం**

**ముంబై, న్యూఢిల్లీ, చెన్నై నగరాలకంటే అధికంగా జారీ**

› 6



## ఉద్యోగులపై విప్రో వేటు!

**వందల మందికి ఉద్వాసన**

**యూపీఎస్‌లో 12 వేలు**

**పేపాల్‌లో 2,500 మంది**

**కొత్త ఏడాదిలోనూ కోతలు**

› 10




• **బీఆర్ఎస్ ఉద్యోగాలు.. కాంగ్రెస్ పత్రాలు**



ఎల్బీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు తదితరులు

• **మాకూ న్యాయం చేయండి!**



నర్సింగ్ నియామకాల్లో 20% వెయిటేజీ ఇస్తామని బీఆర్ఎస్ సర్కార్ హామీ ఇచ్చినా కాంగ్రెస్ సర్కారు పట్టించుకోలేదని ధర్నా చేస్తున్న టిమ్స్ నర్సులను అరెస్టు చేస్తున పోలీసులు

# 6956 మందికి నియామక పత్రాలు

**బీఆర్ఎస్ సర్కారు నోటిఫికేషన్**

**కాంగ్రెస్ నియామకం**

*గత బీఆర్ఎస్ సర్కారు నర్సింగ్ ఆఫీసర్స్ ఉద్యోగ భర్తీ ప్రక్రియను పూర్తి చేయగా.. ఎంపికైనవారికి కాంగ్రెస్ సర్కారు నియామక పత్రాలు అందజేసింది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా బుధవారం అట్టహాసంగా నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మొత్తం 6,956 మందికి తన చేతులమీదుగా ఆర్డర్ కాపీలు అందజేశారు. స్టాఫ్‌నర్సుల నియామకం చాలారోజులుగా పెండింగ్‌లో ఉన్నదని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సమస్యను పరిష్కరించిందని చెప్పుకొచ్చారు.*

*త్వరలోరెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, 15 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు సీఎం ప్రకటించారు. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన పూర్తయ్యిందని ఇక వరుసగా నియామకాలు ఉంటాయని స్పష్టం చేశారు. కాగా, 7 వేల నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీతో రాష్ట్ర ప్రభుత్వంపై నెలకు రూ.500 కోట్ల అదనపు భారం పడుతున్నదని, ఏటా రూ.60 లక్షల మేర ఖర్చవుతుందంటూ ఆర్థిక మంత్రి భట్టి చేసిన ప్రసంగంపై అధికారులు, సభికులు విస్మయం వ్యక్తంచేశారు.*

**వైద్యారోగ్య శాఖలో ఎంపికైన నర్సింగ్ ఆఫీసర్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ చేతుల మీదుగా అందజేత**

**ఎల్బీ స్టేడియం వేదికగా అట్టహాసంగా కార్యక్రమం**

**మంత్రులతో కలిసి ఆర్భాటంగా ఆర్డర్ కాపీలు**

**ఏడాదిలోగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ** › 2

**త్వరలో 15వేల 'పోలీస్' ఉద్యోగాలకు నోటిఫికేషన్**

**టీఎస్‌పీఎస్సీ ద్వారా వరుసగా నియామకాలు**

**మరోసారి స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్**

### ఇక 'ఆఫీసర్లు'గా స్టాఫ్ నర్సులు

నర్సింగ్ ఆఫీసర్‌గా మారుస్తూ సర్కారు నిర్ణయం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన › 2



› 2

## ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సెల్ఫ్ డబ్బా

నర్సింగ్ నియామకాలు తామే చేసినట్టు ప్రచారం

50 రోజుల్లోనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేశారా?

యథార్థం చెప్తే శాపనార్థాలు అని అంటున్నరు

రేవంత్‌కు కాంగ్రెస్ అధిష్ఠానమైనా గడ్డిపెట్టాలి

ముఖ్యమంత్రిపై మాజీమంత్రి హరీశ్‌రావు ఫైర్

# జార్ఖండ్ సీఎం సొరేన్ అరెస్ట్

## అదుపులోకి తీసుకున్న ఈడీ

భూ కుంభకోణం కేసులో చర్యలు

సీఎం పదవికి సొరేన్ రాజీనామా

హేమంత్‌పై బీజేపీ రాజకీయ కుట్ర

అధికార జేఎంఎం నేతల ఆగ్రహం

**నూతన సీఎంగా చంపై సొరేన్**

రాంచీ, జనవరి 31: జార్ఖండ్ రాజకీయాల్లో సంచలనం. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్ చేసింది. పలు నాటకీయ పరిణామాల మధ్య బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు సొరేన్ విచారించిన ఈడీ.. అనంతరం అదుపులోకి తీసుకున్నది. విచారణలో అధికారులు అడిగిన ప్రశ్నలకు సొరేన్ సమాధానం దాటవేస్తున్న క్రమంలో మనీలాండరింగ్ నియంత్రణ చట్టం(పీఎంఎల్‌ఏ) కింద ఆయన్ను కస్టడీలోకి తీసుకొన్నట్టు ఈడీ వర్గాలు వెల్లడించాయి. హేమంత్ సొరేన్‌ను ఈడీ గురువారం › 7వ పేజీలో



రాజీనామా చేసేందుకు కారులో వస్తున్న హేమంత్ సొరేన్



## కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు

డిల్లీ మద్యం పాలసీ కేసులో జారీ

ఫిబ్రవరి 2న విచారణకు రావాలని ఆదేశం

› 7

**మాకు ఓటెయ్యకుంటే**

## గ్యారెంటీలు ఆపేస్తాం

ప్రజలకు కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలకృష్ణ బెదిరింపులు

కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ బీజేపీ

ఓట్ల కోసం బ్లాక్‌మెయిల్‌కు దిగడం సిగ్గుచేటని ఆగ్రహం

› 7

## ఒకే ఠాణాలో 85 మంది బదిలీ

**పంజాగుట్ట స్టేషన్‌లో పోలీసులపై వేటు**

**హైదరాబాద్ సీపీ సంచలన నిర్ణయం**

**ఇంతమందిని స్థానచలనం దేశంలో ఇదే మొదటిసారి**

› 6



## జ్ఞానవాపి మసీదులో పూజలు

• అనుమతిచ్చిన వారణాసి జిల్లా కోర్టు

• ఏడు రోజుల్లో పూజలకు ఏర్పాట్లు చేయాలి

• జిల్లా యంత్రాంగానికి కోర్టు ఆదేశం

• ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేస్తాం: అంజుమన్ ఇంతెజామియా కమిటీ

• 1993 వరకు మసీదులోనే పూజలు › 7

• పూజారి సోమ్‌నాథ్ వ్యాస్ వారసుల వెల్లడి



## ఇన్నోవేషన్‌లో తెలంగాణ టాప్

ఆవిష్కరణల్లో దేశంలోనే ప్రథమ స్థానం

2014–23 మధ్య 4శాతం వృద్ధి నమోదు

ఎకోరాప్ '3ఐ' నివేదికలో వెల్లడి

ఆవిష్కరణల ప్రోత్సాహానికి కేటీఆర్ కృషి

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): కేసీఆర్ సర్కారు ఆవిష్కరణలకు ఇచ్చిన ప్రోత్సాహ ఫలితంగా దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. ఆవిష్కరణల్లో ఏ రాష్ట్రం సాధించని విధంగా 4 శాతం వృద్ధి సాధించింది. ఈ వృద్ధి మరింత పెరిగే అవకాశం ఉన్నదని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎకోరాప్ సంస్థ 3ఐ (ఇండియా, ఇంక్యుబేటింగ్, ఇన్నోవేషన్స్) పేరుతో విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం దేశంలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, ఫిజిక్స్, బయోటెక్నాలజీ, సివిల్, మెటలర్జీ తదితర రంగాల్లో ఆవిష్కరణలు అధికంగా జరుగుతున్నాయి. గుజరాత్, తెలంగాణ, రాజస్థాన్, › 3వ పేజీలో

**కోదండరాం అర్హత లేమిటి?**

## నాకు లేనిదేమిటి?

గవర్నర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించారు

ఎరుకలను అవమానించిన రేవంత్ క్షమాపణ చెప్పాలి

మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ



హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా నామినేట్ కావడానికి ప్రొఫెసర్ కోదండరాంకు ఉన్న అర్హతలేమిటి? తనకు లేనిది ఏమిటని మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ ప్రశ్నించారు. తన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించిన తీరు బాధ కలిగించిందని, రాజ్యాంగ పరిరక్షకురాలిగా ఉండాల్సిన గవర్నర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించారని › 2వ పేజీలో

